క్లుప్తంగా

జనగామ ఎస్సైగా శ్వేత



జనగామ: జనగామ మహిళా ఎస్సైగా మాచర్ల శ్వేత పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు ఆదివారం సీఐ ఎలబోయిన శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం కాజీపేట పీఎస్‌లో పని చేస్తున్న ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం ఎస్సైలు సృజన్, రుక్మాచారి, అరుణ్ కుమార్ ముగ్గురు విధులు నిర్వర్తిస్తుండగా, నాల్గవ ఎస్సై సేవలు అందుబాటులోకి వచ్చాయి.

కమిటీ ఎన్నిక

జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్‌లో యువ చైతన్య యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాటికాయల రాకేష్, ఉపాధ్యక్షులుగా కాకి చందు, ప్రధాన కార్యదర్శిగా తాటికాయల స్టాలిన్, కోశాధికారి తాటికాయల వంశీ, కార్యదర్శి తాటికాయల విద్యసాగర్, గేమ్ సెక్రటరీగా తాటికాయల అఖిల్, ప్రచార కార్యదర్శులు తాటికాయల సాయి, కార్యవర్గ సభ్యులుగా రవితేజ, ఉదయ్, ప్రశాంత్, అమర్, అనిల్, సుశాంత్‌తో పాటు తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

నియామకం



దర్శనాల రవి

రఘునాథపల్లి: మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇన్‌చార్జ్‌గా దర్శనాల రవిని నియమించినట్లు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణకోసం పోరాటం ఉధృతం చేస్తానన్నాడు. తనకు పదవి వచ్చేల కృషిచేసిన బొంగురు విజయ్, కొయ్యడ మల్లేషం, తాళ్లపల్లి కుమార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

చిల్పూరు: గ్రామంలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఆదివారం మండలంలోని వెంకటాద్రిపేట నాయకులు ఎమ్మెల్యే రాజయ్యను కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కందుల రఘుపతి, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, గొట్టిముక్కల సురేష్, చేపూరి విజయ్, గట్టుమల్లయ్య మాట్లాడుతూ గ్రామంలో చాలా మందికి ఇళ్లు లేవని, ఇటీవల ప్రభుత్వం ప్రారంభించిన బీసీబంధు పథకాన్ని అర్హులకు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బియ్యం అందజేత




బియ్యం అందజేస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మహ్మద్ మొయినొద్దీన్ కుటుంబ సభ్యులకు కొండి బాగిరెడ్డి లక్ష్మమ్మ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు కొండి వెంకట్‌రెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు. ఆదివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బొమ్మెన ఆంజనేయులు, అల్వాల నర్సింగారావు, అజీమ్, మున్నా, షబ్బీర్, గంధమల్ల జంపయ్య, కర్రె యాదగిరి, వెంకటయ్య, మహాత్మాచారి, సందీప్, సిద్దమ్మతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ సీజ్

బచ్చన్నపేట: మండల కేంద్రంలో పోచన్నపేట వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బచ్చన్నపేట సమీపంలో ఇసుక ట్రాక్టర్‌ను పక్కకు నిలిపి డ్రైవర్ పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. మండలంలోని గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు వద్ది కరుణాకర్, పిట్టల అజయ్, ట్రాక్టర్ యజమాని బుర్రి భాస్కర్, ట్రాక్టర్ ముందు బైక్‌పై పైలెట్‌గా వెళ్లే బుర్రి క్రాంతిలపై కేసు నమోదు చేశారు. అలాగే ఇసుక ట్రాక్టర్‌ను, బైక్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి నలుగురిపై కేసులు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రేషన్ డీలర్ మృతి



మైబూబ్ (ఫైల్)

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన 3వ నంబర్ రేషన్ షాప్ డీలర్ మైబూబ్ ఆదివారం మృతి చెందాడు. శనివారం సాయంత్రం అనారోగ్యం పాలైన ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా మృతి చెందాడు. దాదాపు 50 ఏళ్లుగా రేషన్ డీలర్‌గా సేవలందిస్తున్న ఆయన మృతిపై స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు విచారం వ్యక్తం చేశారు.

బచ్చన్నపేట: భోజనం చేస్తున్న జీపీ సిబ్బంది



కొడకండ్ల: మోకాళ్లపై నిల్చొని నిరసన..



స్టేషన్‌ఘన్‌పూర్: వంటావార్పు చేస్తున్న కార్మికులు



డిమాండ్లు నెరవేర్చే వరకూ సమ్మె

తరిగొప్పుల: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు సమ్మెను విరమించబోమని హెచ్చరించారు. ఈ సమ్మెలో అన్ని గ్రామాల జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

వంటావార్పుతో జీపీ కార్మికుల నిరసన

స్టేషన్‌ఘన్‌పూర్: జిల్లా వ్యాప్తంగా జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డివిజన్ కేంద్రంలో కార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా ఆదివారం వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జీపీ కార్మికుల జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు, జీపీ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడురు భాస్కర్ మాట్లాడారు. 11వ పీఆర్‌సీలో నిర్ణయించిన కనీస వేతనం రూ.19వేలు అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు రావుల జగన్నాథం, కందాలోజు రాజు, కుంభం రాజు, బోసు రాజు తదితరులు పాల్గొన్నారు. కాగా సమ్మెలో కార్మికులు సాక్షి దినపత్రికను చదువుతూ కనిపించారు.

బచ్చన్నపేట: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని జీపీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 11వ రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా వంటావార్పు నిర్వహించారు. సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, బీఎస్పీ నేతలు నాగిళ్ల కిష్టయ్య, టీకులపెల్లి రవి, గడిపె రవిలు సంఘీభావం తెలిపారు. జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



పాలకుర్తి: మాట్లాడుతున్న సోమన్న

కొడకండ్ల: తమ డిమాండ్‌లపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించేదాక సమ్మె కొనసాగిస్తామని జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నూనెముంతల యాకన్నలు స్పష్టం చేశారు. సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. శ్రీనివాసచారి, వెంకన్న, రమేష్, శ్రీనివాస్, ఐలయ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు తగవు

దేవరుప్పుల: ప్రత్యేక తెలంగాణలో కాంట్రాక్టు తదితర ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ చేస్తామన్న హామీ నీరుగార్చడమేగాక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న తమ స్థానంలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం తగదని సీఐటీయూ(జీపీ) మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు హెచ్చరించారు. మండల పరిషత్ వద్ద గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్ష వద్ద బతుకమ్మ ఆటతో నిరసన తెలిపారు. ఎడవెల్లి వెంకట్ రెడ్డి, సోమరాజు, సైదులు, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, రాజు, ఐలయ్య, వెంకన్న పాల్గొన్నారు.



దేవరుప్పుల: బతుకమ్మ ఆటతో కార్మికుల నిరసన

పంచాయతీ కార్మికుల భిక్షాటన

జఫర్‌గఢ్: సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో డప్పుచప్పుళ్లతో జీపీ కార్మికులు భిక్షాటన చేపట్టారు. రాజు, ఠాకూర్ వివేక్‌సింగ్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి సిబ్బందిపై ప్రభుత్వ నిర్లక్ష్యం

పాలకుర్తి: చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న జీపీ క్షేత్రస్థాయి సిబ్బంది సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీపీఎం జిల్లా నాయకులు అన్నారు. చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో బెల్లి సంపత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న మాట్లాడుతూ గత 11 రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తించడం సరికాదని అన్నారు. సారయ్య, సత్యం, అశోక్ బాబు, నాగయ్య, ఇంద్రారెడ్డి తదితరులపాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని నిరసన

రఘునాథపల్లి: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిరసన తెలిపారు. జిల్లా జేఏసీ అధ్యక్షుడు బత్తిని వెంకన్న సంఘీభావం తెలిపారు.



తరిగొప్పుల: సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు



జఫర్‌గఢ్: భిక్షాటన చేస్తూ..



రఘునాథపల్లి: మోకాళ్లపై నిల్చొని..

క్రీడలు గ్రామాలకు వారధిగా నిలవాలి



క్రీడాకారులతో జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

చిల్పూరు: క్రీడాపోటీలు గ్రామాలకు వారధిగా నిలవాలని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని లింగంపల్లిలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి, రెండో బహుమతి గెలుపొందిన లింగంపల్లి, మచ్చుపహాడ్ జట్టుకు బహుమతులను అందజేశారు. రంజిత్‌రెడ్డి, సమ్మక్క–సారలమ్మ జాతర చైర్మన్ శ్రీను, బాలరాజు, సందోజు రవీంద్రచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

తరిగొప్పుల/బచ్చన్నపేట: యువత అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం తరిగొప్పుల, బచ్చన్నపేట మండలంలోని అంకుషాపూర్, బంజరపల్లి, కొత్తతండా, తరిగొప్పుల, అలింపూర్‌లో బేజాడి ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీ బాల్, క్రికెట్ కిట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్‌కుమార్, నాయకులు నవీన్ కుమార్, నరసింహ్మారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, రాజు, సాంబార్ రవి, ప్రవీణ్‌నాయక్, సాయి, సతీష్, హరికృష్ణ, బూత్ అధ్యక్షులు నర్సింహులు, శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల: అంకుషాపూర్‌లో క్రికెట్ కిట్లు అందజేస్తున్న బేజాడి బీరప్ప

బాధిత కుటుంబానికి బాసటగా నిలుద్దాం..



ఆర్థికసాయం అందజేస్తున్న ఏల సుందర్

దేవరుప్పుల: అకాల మరణం పొందిన లొడంగి ఆంజనేయులు కుటుంబానికి బాసటగా నిలుద్దామని బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని కొత్తకాలనీలో తేలుకాటుతో మృతి చెందిన ఆంజనేయులు కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. దేవరుప్పుల హైస్కూల్ 2006–07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు మృతుడి కూతురు అభ్యున్నతి కోసం రూ.లక్ష 4 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్, క్వింటా బియ్యాన్ని అందజేసి బాల్యమిత్రుడి పట్ల దాతృత్వాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, ఉపసర్పంచ్ దశరథ, డాక్టర్ ఏల అనిల్‌కుమార్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, యాదగిరి, తిరుమలేష్, నర్సింహ, బాల్యమిత్రులు గొడిశాల వెంకటేశ్, నవీన్, శేఖర్, నరేష్, క్రాంతి, యాదగిరి, మహేష్, వెంకన్న, కుమార్, ఐలయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెగూడెంలో ఉచిత వైద్యశిబిరం

జఫర్‌గఢ్: బాలవికాస సేవా సంస్థ, లక్ష్మీనర్సింహ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వడ్డెగూడెంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ బల్లెపు నర్సింగరావు ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖిల్, హర్షిక, నాగశ్రీ, పరహా, సుభాష్, పాష, రాణితోపాటు తదితరులు పాల్గొన్నారు.

19న నర్మెటలో..

నర్మెట: మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నర్మెట అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు పల్లె ప్రభుదాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో దంత, కంటి, పలు రకాల పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని, అవసరమైన వారికి మందులను కూడా అందిస్తారని, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

జనగామ ఆర్డీఓగా మురళీకృష్ణ

జనగామ: జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)గా మురళీకృష్ణకు పోస్టింగ్ ఇస్తూ... రెవెన్యూ డిపార్టుమెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న ఆర్డీఓ మధుమోహన్ బదిలీ కాగా, రెండు రోజుల క్రితం గతంలో మెదక్‌లో పని చేసిన సాయిరాంకు పోస్టింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆయన ఇక్కడ విధుల్లో చేరక ముందే.. రంగారెడ్డి జిల్లా చేవెళ్లకు బదిలీ కాగా, హైదరాబాద్ ఏరియాలో తహసీల్దార్‌గా పని చేసి, ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న మురళీకృష్ణ పదోన్నతిపై ఇక్కడకు రానున్నారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు ఆర్డీఓలు మారడంపై చర్చ జరుగుతుంది.

మంత్రిని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



దేవరుప్పుల: విదేశీ పర్యటన ముగించుకొని ఉమ్మడి జిల్లా కేంద్రం హనుమకొండకు చేరిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మండల సీనియర్ నాయకులు బస్వ మల్లేషమ్, సోషల్ మీడియా మండల కార్యదర్శి జి రాజు, బాషిపాక కృష్ణ, నీర్మాల ఎంపీటీసీ మేడ కళ్యాణివెంకటేశ్వర్లు తదితరులు కలిశారు.

నివాళి



జనగామ: గుండెపోటుతో మృతిచెందిన తరిగొప్పుల ఎంపీడీఓ జయరావు మృతదేహానికి ఆదివారం పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంచి అధికారిని కోల్పోవడం బాధాకరమన్నారు.

అభినందనీయం



సరుకులు, మందులు పంపిణీ చేస్తున్న సావిత్రి

దేవరుప్పుల: పశుసంపద సంరక్షణ కోసం గోశాల ప్రతినిధులు అందజేస్తున్న సేవలు అభినందనీయమనీ ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. ఆదివారం మండలంలోని సీతారాంపురం అనాథ శరణాలయంలో గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని చేపడుతున్న సామాజిక సేవల్లో భాగంగా వృద్ధులకు వైద్యచికిత్సలు చేసి మందులు, మూడు నెలలకు సరిపోను నిత్యావసర సరుకులు అందజేశారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు కిరణ్, జనగాం,వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు గణేష్, యాకు, భాస్కర్. సుధాకర్ ఉన్నారు.

మహిళా సంఘ భవనాన్ని పూర్తి చేయాలి



భూమిపూజలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్

చిల్పూరు: మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్మించే భవనాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గంగా, యమున, కృష్ణవేణి మహిళా సంఘానికి జెడ్పీ నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు కాగా ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏడవెల్లి కృష్ణారెడ్డితో కలిసి భూమిపూజ కార్యాక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం లీడరు మాదంశెట్టి కనుకతార అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, ఎంపీటీసీ మునిపల్లి సుధాకర్, ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, అలుగు అశోక్, మేడ్చల్ రమేష్, వెన్నం రవీందర్‌రెడ్డి, ఊరడి సతీష్, నామాల మల్లేషం, మంతెన రాజు, శమాదేవి, నవ్య, కరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి నీటి వసతి కోసం బోరు, మోటారు మంజూరు చేయాలంటూ రంజిత్‌రెడ్డి, వెన్నం మాదవరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు నామోజు అశోక్, సన్నికుమార్, అరుణ్, చొప్పరి హరీష్, సాయిలు జెడ్పీ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులు రాజు, శ్రీనివాస్‌ను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లొడెం రజిత, రవీందర్, గాలి ప్రవీణ్, ఉప సర్పంచ్ కొడ సంపత్, గూళ్ల ప్రకాష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న శ్రీనివాస్

నర్మెట: రాబోవు అసెంబ్లీ ఎన్నికల నాటికి సీపీఐ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, ఆకుల సుగుణమ్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పాతూరి ప్రశాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు అందించాలని, ఇళ్లు కట్టుకునే వారికి రూ. 5 లక్షలు చెల్లించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేవరకొండ పద్మ, మాలోత్ సీతారాం, కొంపెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి వెంకటయ్య, తేజావత్ విజయ, చిలుక కృష్ణ, శ్రీరామ్ మల్లయ్య, రాయారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో వంట మనిషి, వాచ్‌మన్ పోస్టుల నియామకానికి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు హాస్టల్ ఇన్‌చార్జ్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. గతంలో వంటపనిచేసిన అనుభవం ఉండాలని చెప్పారు. వంట మనిషికి రూ.6,500, నైట్ వాచ్‌మన్‌కు 8,710 నెల జీతం చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు.

మైసమ్మకు పూజలు



జనగామ రూరల్: ఆషాఢ మాసం పర్వదినం పురస్కరించుకుని జనగామ మండలం చీటకోడూరు పొట్టిగుట్ట మైసమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. వంగపల్లి కుమార్, వంగపల్లి సత్యం, వేణు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ అన్నారు. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశానుసారం పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేపడుతున్న మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా డివిజన్ కేంద్రంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరంకుశ, అవినీతి పాలన సాగుతుందని, బీఆర్‌ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ, దిలీప్, శ్రీను, విష్ణు, కె.శరత్‌కుమార్ పాల్గొన్నారు.



టిఫిన్ బైఠక్‌లో మాదాసు వెంకటేష్

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

బచ్చన్నపేట: సెల్ ఫోన్ కలిగిన ప్రతీ ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు అన్ని వివరాలు చెప్పకూడదని ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని బండనాగారంలో పోలీస్ కళా జాగృతి బృందంచే కళాజాతాను నిర్వహించారు. సమాజంలో చోటుచేసుకుంటున్న పలు సంఘటనలను కథలు, నాటికల రూపంలో ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి వివరాలు తెలుపాలని, ఓటీపీ అడిగి బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న మొత్తం డబ్బులను నేరగాళ్లు కొట్టేస్తుంటారని అన్నారు. అలాంటప్పుడు 24 గంటల్లో 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అలాగే విద్యార్థులు చదువులపై శ్రద్ధ చూపించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా ఆపద సమయంలో 100కు కాల్ చేస్తే మీరు ఉన్న ప్రదేశానికి 15 నిమిషాల్లో పోలీసులు వస్తారని, పలు అంశాలపై అవగాహన కలిగించారు. కానిస్టేబుల్ జమాలుద్దీన్, కళాకారులు పాల్గొన్నారు.

మీటర్ బిగించుకొని సబ్సిడీని వినియోగించుకోవాలి

కొడకండ్ల: విద్యుత్ మీటర్ లేకుండా గృహ విద్యుత్ వాడకం నేరమని, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన మీటర్ బిగించుకొని ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ సబ్సిడీని వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ మాలోత్ హుస్సేన్‌నాయక్ కోరారు. ఆదివారం మండలంలోని ఏడునూతుల పంచాయతీ పరిధిలోని జమ్మికుంట తండాను ఆయన సందర్శించి గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ జీపీ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో పాటు రూ.1,050 చెల్లించి మీటర్ పొందాలన్నారు. తద్వారా ప్రభుత్వం నెలకు 101 యూనిట్ల వరకు అందించే ఉచిత విద్యుత్ సబ్సిడీని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాములు, హెల్పర్ బొల్లి మహేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఈ హుస్సేన్‌నాయక్